


# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

ఓ చిట్టడవిలో షూటింగ్ పెట్టుకున్నాడో చిత్రనిర్మాత. ఓ ఆటవికుడు ఆ నిర్మాత దగ్గరకి వెళ్ళి చెప్పాడు.

"రేపు వర్షం"

మర్నాడు జోరుగా వాన కురిసింది. ఇంకో రోజు వెళ్ళి చెప్పాడు

"రేపు తుఫాను"

మర్నాడు పెద్దతుఫాను వచ్చింది. నిర్మాతకి ఆశ్చర్యం కలిగింది. ఆ ఆటవికుడు మర్నాటి వాతావరణాన్ని అంత కరెక్ట్‌గా ఎలా చెప్పగలుగుతున్నాడా అని. తన ప్రొడక్షన్ మేనేజర్‌ని పిలిచి , అతనికి ఓ పదివేలు ఇచ్చి షూటింగ్ జరుగుతున్నంతకాలం మర్నాటి వాతావరణం ఆ ఆటవికుడు చెప్పేలా అంగీకారం కుదుర్చుకోమని చెప్పాడు.

ఈ విధంగా కొన్ని వారాలపాటు ఆ ఆటవికుడు చెప్పిన రీతిలోనే వాతావరణం ఉండడంతో , నిర్మాత షూటింగ్ ని ఆ ప్రకారం ఏర్పాటు చేసుకున్నాడు.

ఓ రోజు నిర్మాత ఆ ఆటవికుడ్ని పిలిచి చెప్పాడు..

"రేపు క్లైమాక్స్ సీన్స్ తీస్తున్నాం. వర్షం తప్పనిసరిగా రావాలి. రేపు వర్షం పడుతుందా?"

"తెలీదు .. నా రేడియో పాడైంది.." జవాబు చెప్పాడా ఆటవికుడు..

# చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

ఒక స్కూలు ముందు రోడ్డు పక్కన , వాహనాలను మెల్లిగా నడవమని సూచిస్తూ "పిల్లల్ని చంపకండి" అని ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన బోర్డు ఉంది. ఓ ఆకతాయి విద్యార్థి దానికింద "టీచర్లు వచ్చే వరకూ ఆగండి" అని రాశాడు.

❀❀

సైనికాధికారి తన సైనికులకు విధి నిర్వహణ గురించి చెబుతున్నాడు.

"మీకు అప్పగించిన పని చాలా హీనమైంది కావచ్చు, నీచమయిందిగానూ అనిపించవచ్చు. పైగా అసభ్యకరమైంది కావచ్చు. పై అధికారి మీకు ఎటువంటి పని అప్పగించినా మీరు మాత్రం చివరలో ఓ మాట చెప్పే హక్కు , అధికారం ఎప్పుడూ ఉంటాయి.." అని చెప్పి, ఈ క్షణం అందరి ముఖాలూ చూసి " ఆ మాటేమిటంటే ..`చిత్తం..!` " అంటూ ప్రసంగం ముగించాడు.

❀❀

ఓ చిన్న పట్టణంలో ఉన్న స్థానిక దినపత్రిక గతకొద్ది మాసాలుగా ఏ విధమైన సంచలనాత్మక వార్తలూ ప్రచురించడం లేదు. అటువంటి విషయాలు కూడా ఆ పట్టణంలో పెద్దగా ఏమీ జరగలేదు. ఓసారి ఆ పట్నంలో వానవచ్చి కరెంటు తీగలు తెగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. పత్రిక సంపాదకుడు వెంటనే ఇద్దరు విలేఖరులను అక్కడకు వెళ్ళమన్నాడు. వాళ్ళు ఆశ్చర్యపోయి ఈ "ఈ మాత్రం దానికి ఇద్దరు ఎందుకండీ..?" అన్నారు. అందుకు ఆయన చెప్పిన సమాధానం "ఒకరు ఆ తీగను ముట్టుకోడానికీ, మరొకరు ప్రత్యక్ష కథనం వ్రాయడానికీ..!"

❀❀

"నేనుత్త వెర్రివాడినని మీ అనుమానమా?"

"అనుమానమా.!? అబ్బే ఆ విషయంలో అనుమానం ఏ మాత్రమూ లేదు..!"

❀❀

జంబులింగం తన కొత్త లేడీ సెక్రటరీని గురించి ఇంట్లో వర్ణించి చెబుతున్నాడు. "ఆ అమ్మాయి చాలా తెలివైంది, చురుకైంది, మంచి చొరవ ఉన్న పిల్ల. సరిగ్గా టైముకి ఆఫీసుకు వస్తుంది. చూడ్డానికి కూడా చక్కగా బొమ్మలా ఉంటుంది..."

ఆ మాట విని జంబులింగం ఐదేళ్ళ కూతురు మధ్యలో ఆపి "బొమ్మలా ఉంటుందా డాడీ..!? అయితే నా బొమ్మలాగా పడుకోపెట్టినపుడు కళ్ళు మూసుకుంటుందా?" అని అడిగింది..!!

❀❀

అతి తెలివి అప్పారావు రెండువేలు పెట్టి కావాలని మరీ పేనసోనిక్ రేడియో కొన్నాడు. ఇంటికి వెళ్ళి రేడియో పెట్టగానే " ఆలిండియా రేడియో.." అని వినిపించింది. కోపంతో షాపుకు తిరిగి వచ్చి "ఏమయ్యా.. రెండువేలు తీసుకుని మోసం చేస్తావా? నేనేమైనా పల్లెటూరివాడిననుకున్నావా? పేనసోనిక్ రేడియో అనిచెప్పి ఆలిండియా రేడియో ఇస్తావా నాకు!?" అంటూ గంతులేశాడు ఆ షాపులోని సేల్స్‌మేన్ మీద.

❀❀

ఓ రోజు గుర్రప్పందాల్లో లక్షల రూపాయలు పోగొట్టుకున్న ఓ పెద్దమనిషి, ఓ పెద్ద హోటల్ కి వెళ్ళి "పదో అంతస్తులో గది ఏదైనా ఖాళీ ఉందా?" అని అడిగాడు.

"ఎందుకు నిద్రపోవడానికా? దూకడానికా?" అనిఅడిగాడా హోటల్ యజమాని అనుమానంగా!

❀❀

హోటల్లో బల్లలు తుడిచే యాదగిరికి వాళ్ళ ఊరునుండి ఉత్తరం వచ్చింది. అందులో "నీ భార్య కవల పిల్లలని ప్రసవించింది." అని ఉంది.

"అమ్మో.. సంసారం పెరిగిపోయింది.. నేనింతకంటే కాస్త మంచి ఉద్యోగం చూసుకోవాలి." అనుకుని ఉద్యోగాలిప్పించే దళారి దయానందం దగ్గరకు వెళ్ళాడు. "ఏం ఉద్యోగం చెయ్యగలవు నువ్వు? అమ్మకంలో అనుభవం ఉందా? కరెంటు పనేమైనా చెయ్యగలవా? కారు డ్రైవింగ్ చెయ్యగలవా?.." అంటూ ఏవేవో అడుగుతున్నాడు. యాదగిరి నిశ్శబ్దంగా తన జేబులోంచి తనకు వచ్చిన ఉత్తరాన్ని అతనికి చూపించాడు.

❀❀

అంతలావు ఆండాళమ్మ పక్కింటి ఐదేళ్ళ సరోజతో "చూడు బేబీ..! నువ్వు నా అంత అయిన తర్వాత ఏం చేస్తావు?" అని అడిగింది.

"లావు తగ్గేందుకు ప్రయత్నం చేస్తాను.." ఠక్కున చెప్పి, తుర్రున పారిపోయింది సరోజ!!

❀❀

ఓ పెద్ద మనిషి పెళ్ళాంతో గొడవపెట్టుకుని దెబ్బలాడి ఓ చెయ్యి విరగ్గొట్టుకుని ఆస్పత్రిలో చేరాడు. అక్కడ రెండు చేతులకి కట్టుకట్టుకుని ఉన్న మరో పెద్దమనిషిని చూసి "ఓహో..! మీకు ఇద్దరు భార్యలన్నమాట!" అంటూ ఆశ్చర్యపోయాడు..!

❀❀

COMMENTS